క్లుప్తంగా

వృద్ధులకు కంటి పరీక్షలు

గణపవరం: కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్లజోళ్లు ప్రభుత్వం ఇస్తుందని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. మంగళవారం గణపవరం పీహెచ్‌సీ పరిధిలోని ఎ.గోపవరం గ్రామ సచివాలయం వద్ద వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యానికి పలు సూచనలు ఇచ్చారు. 61 మందికి కంటి పరీక్షలు చేశారు. అందరికీ ఉచితంగా కళ్లజోళ్లు ఇస్తా మని కంటి వెలుగు అధికారి శ్రీనివాస్ అన్నారు.

19 నుంచి భీమడోలులో గడప గడపకు మన ప్రభుత్వం

భీమడోలు: గడపగడపకూ మన ప్రభుత్వం విజయవంతం చేసేందుకు సచివాలయ ఉద్యోగుల భాగస్వాములు కావాలని భీమడోలు ఎంపీడీవో జీఎల్ఎస్‌వీ రాఘవన్ అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఈనెల 19వ తేదీ నుంచి భీమడోలులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీడీవో జీఎల్ ఎస్‌వీ రాఘవన్ పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. పంచాయతీ ఆవరణలోను, భీమడోలు ఐకేపీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామకార్యదర్శి ఎస్.ఠాగూర్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

పెదవేగి : వేసవి ఎండలు ముదిరాయని, అధిక వేడి కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జయ గోవింద అన్నారు. మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పెదవేగిలో ప్రజలకు అవగాహన కల్పించారు. వైరల్ జ్వరాలు కరోనా జ్వరం, డెంగీ, చికెన్ గునియా, పొంగు, ఆటలమ్మ తదితర ఫీవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పూర్ణిమ, ఏఎన్ఎం మౌనిక హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, ప్రసాద్ ఆశ కార్యకర్తలు కృష్ణకుమారి, కనకవల్లి, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం



ఉంగుటూరులో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: స్థానిక పంచాయతీ సామాజిక భవనంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన బీజేపీ నేత జి.సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) మాట్లాడుతూ గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయుర్వేద డాక్టర్ లక్ష్మీ సౌజన్య పాల్గొన్నారు. జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయి క్రైస్తవ బోర్డును ఏర్పాటు చేయాలి

దెందులూరు : రాష్ట్ర స్థాయిలో క్రైస్తవుల్లో అన్ని డినామినేషన్లకు సంబంధించి సమస్యల పరిష్కారం, అభివృద్ధి, భద్రత, భవిష్యత్తు కోసం రాష్ట్ర స్థాయి క్రైస్తవ అడ్వయిజరీ బోర్డును ఏర్పాటు చేయాలని పాస్టర్ల ఫెలోషిప్ పౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ మాదాసు ఫిలిప్ అన్నారు. మంగళవారం దెందులూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలకు సంబంధించి క్రైస్తవులకు ఉన్న సమస్యలు, రాష్ట్ర పాలకులకు తెలియడానికి తద్వారా పరిష్కారం అభివృద్ధి నిమిత్తం అడ్వయిజరీ బోర్డు అవసరమన్నారు. జనాభా ప్రతిపాదికన చట్ట సభల్లో క్రైస్తవులకే కోఆప్షన్ భాగస్వామ్యం కల్పించాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిక అందజేస్తామన్నారు. పాస్టర్లకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం, దేవాలయాల నిర్మాణానికి అనుమతి, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలన్నారు. బ్రదర్ హర్షవర్ధన్ ఉన్నారు.

డీఎస్పీ విచారణ

దెందులూరు : శ్రీరామవరానికి చెందిన చిలకా రామకృష్ణ మృతిపై మంగళవారం నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్, దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణ నిర్వహించారు. రామకృష్ణ ఈనెల 4న మృతి చెందగా, తన కుమారుడిది సహజమరణం కాదని గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై అనుమానం ఉందని తల్లిదండ్రులు దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 8న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు డీఎస్పీ విచారణ నిర్వహించారు.

నేడు గడపగడపకు..

గణపవరం: మండలంలోని పిప్పరలో బుధవారం 1, 2 వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము చెప్పారు. ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన



కొక్కిరపాడులో జగనన్న స్టిక్కర్‌ను అంటిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్



రామారావుగూడెంలో 'జగనన్నే మా భవిష్యత్తు'లో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్



భీమడోలు పెరుమాళ్ల స్తంభం ఏరియాల్లో మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నినాదాలు చేస్తున్న లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు

పెదపాడు : జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. మండలంలోని కొక్కిరపాడు కాలనీలో మంగళవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానితో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఇంటి యజమానులతో కలిసి జగనన్న స్టిక్కరును గోడలపై అతికించారు. స్వయంగా నాని, అబ్బయ్యచౌదరి అభిప్రాయ సేకరణలోని 5 ప్రశ్నలకు జవాబులను అడిగి తెలుసుకుని ప్రజల అభిప్రాయాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్రదుర్గాప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, పెదపాడు జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి పాల్గొన్నారు.

గ్రామగ్రామాన మా నమ్మకం నువ్వే జగన్

దెందులూరు : రామారావుగూడెంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ లో వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని పాల్గొని ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరించి జగనన్న డోర్ స్టిక్కర్లు అందజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షులు పర్వతనేని వెంకట్రాజు, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాలి రాంబాబు, పేరం ప్రసాద్, పర్వతనేని నరేంద్ర, పుల్లా శివప్రసాద్, తేరం రామకృష్ణ, పి.బాబ్జి, కొత్తపల్లి సుబ్బారావు, నాయకులు, వార్డు మెంబర్లు, గృహసారథులు, పాల్గొన్నారు. సీతంపేట, దోస పాడు, శ్రీరామవరం, దెందులూరు, గోపన్నపాలెం, జోగన్నపాలెం, నాగులదేవునిపాడు, పోతునూరు కేదవరంలో మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహించారు.

భీమడోలు మండలంలో..

భీమడోలు : మండలంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. భీమడోలు, గుండుగొలను గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల అనుమతితో ఇళ్లకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. భీమడోలులోని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌లతో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి వివరాలు సేకరించారు. గుండుగొలనులో ఉప సర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జహీర్, ఉపసర్పంచ్ ఇనపాల సాయి, సొసైటీ డైరెక్టర్ కిలపర్తి భాస్కరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సుతాపల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ గొటికెల మురళీ, నల్ల శ్రీను, నల్ల శంకర్ పాల్గొన్నారు.

ప్రజల మద్దతు కోరేందుకే ఇంటింటికీ..

నిడమర్రు: ఏలూరు జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ డాక్టర్ ఎండీ. కామిల్ జామ మంగళవారం క్రొవ్విడిలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ ఝాన్సీ , గ్రామ పార్టీ అధ్యక్షుడు ధనుకొండ బుజ్జి, కోఆప్షన్ సభ్యులు ఎండీ సలీం, నేతలు, షకీల్, వలి భాష, కలాషా తదితరులున్నారు. బువ్వనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడు సంకు శ్రీను, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్ పాల్గొన్నారు.

సాగులో భూసార పరీక్ష ఫలితాలకు అధిక ప్రాధాన్యత

భీమడోలు: వ్యవసాయంలో భూసార పరీక్ష ఫలితాలకు అధిక ప్రాధాన్యత ఉందని ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ వై.రామకృష్ణ అన్నారు. భీమడోలు ఆర్‌బీకే-1 వద్ద భూసార పరీక్షల వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో మంగళవారం ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. భూసార పరీక్షల్లో మట్టి నమూనాలు సేకరించడం, వాటి ఫలితాల ఆధారంగా రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై జిల్లాస్థాయిలో 27 మండలాలకు చెందిన ఏడీఏ, ఏవోల, ఆర్‌బీకే ఇన్‌చార్జిలకు వర్క్‌షాపును నిర్వహించారు. కొయ్యలగూడెం అగ్రి ల్యాబ్ ఏవో సోమశేఖర్‌తో పాటు పలువురు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భీమడోలు ఏడీఏ డాక్టర్ పి.ఉషారాజకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 16 వరకు భూసార పరీక్షలపై సబ్‌డివిజన్, మండల స్థాయిలో సంబంధిత అధికారులు ఆర్‌బీకే సిబ్బందికి అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా 27 మండలాల్లో 540 ఆర్‌బీకేల్లో అవగాహన కల్పించి ఆ తర్వాత మార్గదర్శకాలను అనుసరించి భూసార పరీక్షల్లో భాగంగా మట్టి నమూనాలు సేకరిస్తామన్నారు. ప్రభుత్వం కృష్ణా జిల్లాలోని గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రానికి మట్టి నమూనాలు పంపి 15 రోజుల్లో ఫలితాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ ఆధ్వర్యంలో భీమడోలులోని వ్యవసాయ క్షేత్రంలో 25 మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు లలితాసుధా, బుచ్చిబాబు, శైలజ, సీనియర్ సైంటిస్ట్ కె.ఫణికుమార్, ఏవోలు ఉషారాణి, మాధవీప్రియ, బాలిన వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాభీష్టానికి అనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన

- ఇది ప్రజల ప్రభుత్వం
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



నారాయణపురంలో ప్రజలకు పథకాలు వివరించి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సీఎం జగన్ ప్రభుత్వం ప్రజాభీష్టానికి అనుగుణంగా సంక్షేమ పాలన అందిస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురం టూరింగుపేటలో మా నమ్మకం నీవ్వే జగన్ కార్యక్రమం వాసుబాబు ప్రారంభించారు. 135వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వాసుబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. సంక్షేమ ఫలాలు అందుకున్న వారు ఈ విషయం మరవరాదన్నారు. ప్రజల ఆలోచన విధానానికి అనుగుణంగా జగన్ ప్రభుత్వం పాలన సాగించిందన్న విషయం గ్రహించాలని కోరారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి వాసుబాబు నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఏ ఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గడపగడపకు కార్యక్రమంలో వాసుబాబు వెంట జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మండల కన్వీనర్ మరడ మంగరావు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యానారాయణ, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, సచివాలయాల మండల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ, ఉపసర్పంచి అడపాశ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, ఆరవెల్లి మహాలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, నాయకులు బళ్ల త్రిమూర్తులు, సీపాని బాలాజీ, పార్టీ దళిత నాయకులు గంట సుబ్బా రావు, గంటలక్ష్మణరావు, బీసీ నాయకుడు కొరిపల్లి శ్రీను, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



కొక్కిరపాడులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు : ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. మంగళవారం పెదపాడు మండలంలోని కొక్కిరపాడు గ్రామంలో 6వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తుండడంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందని, ఇది చూసి ఓర్వలేక పచ్చ మీడియాను అడ్డం పెట్టుకుని టీడీపీ దుష్ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. ప్రజలు టీడీపీ కల్లబొల్లి మాటలు వినే ప్రసక్తే లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, నాయకులు సంబంగి శ్రావణ్‌కుమార్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నేటితరానికి జ్యోతిరావుపూలే ఆదర్శనీయం



పిప్పరలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వాసుబాబు



గుండుగొలనులో పూలేకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తదితరులు

గణపవరం : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన నవసమాజ నిర్మాత జ్యోతిరావుపూలే అని, ఆయన ఆశయసాధనకు మనమంతా అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గణపవరం మండలం పిప్పర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న డా.జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ దేశంలోని సామాజిక అసమానతలు రూపుమాపడానికి పూలే అహర్నిశలూ కృషి చేశారన్నారు. మహిళలు, దళితులకు విద్య అందించడానికి జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రిభాయి పూలే కృషి చేశారన్నారు. ఎంపీపీ అర్ధవరం రాము, సర్పంచ్ కాకర బేబి, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, వైఎస్సార్ సీపీ నాయకులు కాకర శ్యాం, పుల్లేటి నాగరాజు, బుద్దారపు పుల్లయ్య, రొంగల శ్రీను, ఎంఆర్‌కే, మాకా శ్రీను, మాజీ సర్పంచ్ ముగ్గుళ్ల సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీకాలేజీలో జ్యోతిరావుపూలే జయంతి సోషల్‌వర్కు, చరిత్ర శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.నిర్మల కుమారి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణపవరం మండలం కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జల్లికాకినాడలోని పూలే విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు.

ఆదర్శనీయుడు పూలే

భీమడోలు: మహాత్మా జ్యోతిబాపూలే జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. గుండుగొలనులో మంగళవారం వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీడీవో జీఎల్ఎస్‌వీ రాఘవన్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, పూర్వపు జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యుడు వగ్వాల అచ్యుత రామారావు, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు జహీర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనం నిర్మూలనకు పూలే కృషి

పెదవేగి : సమాజంలో అంటరానితనం నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలేను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ తాతా రమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీఓ రాజ్‌మనోజ్, ఎంఈఓ బుద్ధవాస్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలి



గణపవరం పీహెచ్‌సీలో గర్భిణులను పరీక్షిస్తున్న డాక్టర్ కిరణ్మయి

గణపవరం: గర్భిణులు ప్రతి నెలా క్రమం తప్పకుండా పీహెచ్‌సీకి వచ్చి అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి కిరణ్మయి అన్నారు. మంగళవారం గణపవరం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు అవగాహన కార్యక్రమం, ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా 68 మంది గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అందరూ పీహెచ్‌సీలో పురుడు పోసుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్, పీహెచ్ఎన్ జి.వరలక్ష్మి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు



నగదు జమ అయిన పత్రాలను చూపిస్తున్న హెచ్ఎం పసుమర్తి వెంకట రామ శర్మ

దెందులూరు: జాతీయ స్థాయి దివ్యాంగుల స్కాలర్‌షిప్ 2022–23కు గానూ దెందులూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం పసుమర్తి వెంకట రామశర్మ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులకు వారి ఖాతాల్లో నగదు జమ అయ్యిందని పేర్కొన్నారు. పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న కొడాలి పూర్ణేష్ చౌదరి, దండు హేమంత్‌వర్మ, పిట్టా గౌతమ్, మాగంటి నాగసోమేశ్వరరావు, లంకపల్లి ప్రభుదేవకు ఉపకార వేతనాల కింద ఒకొక్కరికీ రూ.11 వేలు చొప్పున నగదు వారి ఖాతాల్లో జమ అయిందన్నారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన ప్రత్యేక ఉపాధ్యాయుడు సుధీర్ కుమార్‌ను హెచ్ఎం, విద్యార్థులు తల్లి దండ్రులు అభినందించారు.

ఘనంగా ఇరుముళ్ల ధారణ మహోత్సవం

భీమడోలు: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారుల ఇరుముళ్ల ధారణ మహోత్సవం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయం వద్ద మాలధారులు స్వామియే శరణమయ్యప్ప అంటూ చేసిన శరణఘోష ఆ ప్రాంతమంతా మార్మోగింది. మాలధారులు విశేష పూజలు చేసి ఇరుముళ్లు ధరించి శబరిమలైకు తరలివెళ్లారు. ఆలయ చైర్మన్ దత్తాడ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు బృందావన పవన్ నేతృత్వంలో గణపతి పూజ, ఇరుముళ్ల ధారణ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి అల్లూరి రాఘవేంద్రరావు, అర్చకులు పవన్‌లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేశారు. గురుస్వాములు సవలం నాని, వెంకట్రావు, పెద్దులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

పెదపాడు : శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు పురస్కరించుకుని మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో దాతల సహకారంతో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామలకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్యకర్తల పోరాట ఫలితమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆళ్ల నాని, చిత్రంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు : కార్యకర్తల పోరాట ఫలితమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. కొక్కిరపాడు గ్రామంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్‌తో కలిసి రామకృష్ణారెడ్డి అందించిన వైఎస్సార్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల తర్వాత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరయ్యారంటేనే పేద ప్రజలకు పథకాలు ఎంత చేరువయ్యాయో అర్థమవుతోందన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రజలే స్వచ్ఛందగా భాగస్వాములు అవుతున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో మీకు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలనుంచి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదల అభ్యున్నతికి దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 10 అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంతో కలపర్రు కొక్కిరపాడులో పండుగ వాతావరణ ఏర్పడిందన్నారు. పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, ఇంద్రకీలాద్రి ట్రస్టుబోర్డు మెంబరు తొత్తడి వేదకుమారి కృష్ణ, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవ కాంతం, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ డైరక్టరు ముదుగురు సూర్యనారాయణ, డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, స్థానిక సర్పంచ్ మరీదు రెడ్డియ్య, కలపర్రు సర్పంచ్ వత్రపు విష్ణుతులసి కోటిరెడ్డి, ఎంపీటీసీలు వీరంకి బుజ్జి, కలపాల నాగరాజు, కడిమి గోవిందరావు, బెజవాడ నర్సింహారావు, బెజవాడ శేఖర్, బెజవాడ సత్యన్నారాయణ, చిన్నాల భూషణం, ఇల్లూరి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు పామర్తి రంగారావు, చిన్నం వెంటేశ్వరరావు, నాయకులు వత్రపు గోవిందరావు పాల్గొన్నారు.